## అనాధ విద్యార్థులు ఆందోళన చెందవద్దు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**వికారాబాద్,ఏప్రిల్29, ప్రభాతవార్త:** జిల్లాలోని పలు వసతి గృహాల్లో ఉంటున్న అనాధ విద్యార్థులు వేసవి సెలవులు వచ్చాయని ఆందోళనచెందవద్దని,వారికోసంబాలసదన్, చైల్డ్‌కేర్ ఇన్సిట్యూట్‌లో భోజనవసతి ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా7 సంవత్సరాల ుండి18 సంవత్సరాల అనాధ పిల్లలు, ఇప్పటి వరకు హాస్టల్లో చదివి ఇపుడు వేసవి సెలవుల్లో వారి బంధువుల దగ్గర వుండటానికి ఇబ్బంది పడినచో వారి కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేస్తే వారికి బాల సదన్, చైల్డ్ కేర్ ఇన్సిట్యూట్స్‌లో వుంచి తగిన భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇతర వివరాలకు కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వెంకటేశం, డిసిపిఓ శ్రీకాంత్, బి ర్ బి కోఆర్డినేటర్ కాంత రావు, జిల్లా సంక్షేమ అధికారి జయసుధ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త :** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని గిర్మాపూర్, మేడ్చల్ పట్టణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో ధృవీకరణ అంశాల జాబితాలోని ప్రతిఅంశాన్నిజాగ్రత్తగా పరిశీలించాలని ఈ సందర్భంగా సూచించారు. అదేవిదంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఆదేశించారు.మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌నాగిరెడ్డి,గిర్మాపూర్ మాజీ సర్పంచ్ బాలప్ప పాల్గొన్నారు.

## భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి



దోమ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**దోమ, ఏప్రిల్29 ప్రభాతవార్త:** భూములసమస్యల పరిష్కారానికి భూభారతి నూతన చట్టం ఎంతగానో ఉపయోగ పడుతుందని వికారాబాద్‌జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు .మంగళవారం నాడుదోమ మండల కేంద్రములోని రైతువేదిక భవనంలో రైతులు,అదికారులతో సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన రెవెన్యూ చట్టం పోర్టల్‌ద్వారాసులువుగా రైతులకు పనులు జరిగే అవకాశం ఉందని రైతులకు సూచించారు.రెవెన్యూ కార్యాలయముల చుట్టు తిరగకుండా విరాసత్,సాదాబైనామా,నిషేదితభూములు,ప్రభుత్వ భూములు,ఆర్ఓఆర్ మార్పులు,చేర్పులు సేవలు సులభతరముగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమములోదోమ తహసిల్‌దార్ పురుషోత్తం, మండల పరిషత్ అభివృద్ధి అదికారి గ్యామా,వ్యవసాయ అదికారి ప్రబాకర్‌రావు,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి,రాఘవేందర్‌రరెడ్డి,బంగ్లయాదయ్య,ప్రబాకర్‌రెడ్డి,జాకటి వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఏమ్మేల్యే సహకారంతో మల్కాపూర్ గ్రామ అభివృద్ధి

-మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి



గ్రామ వార్డులో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంస్తున్న మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి

**చేవెళ్ల,ఏప్రిల్29,ప్రభాతవార్త:**చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో మల్కాపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుందని మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం చేవెళ్ల మున్సిపాలిటి పరిధిలోని మల్కాపూర్ గ్రామ వార్డులో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పది లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామానికి చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య విరివిగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. మల్కాపూర్ గ్రామానికి గల లింకు రోడ్డులను పూర్తి చేసి రవాణ సౌకర్యంను మెరుగు పరిచారన్నారు. గ్రామంలో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనెజీ పనులను ఒజూరు చేశారన్నారు. త్వరలో మల్కాపూర్ గెటు నుండి గ్రామం వరకు బిసి రోడ్డుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి మర్పల్లి క్రిష్ణారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,సీనియర్ నాయకులు సోలిపురం బల్వంత్‌రెడ్డి,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ బక్కరెడ్డి యాదిరెడ్డి,కెరెల్లి కరుణాకర్‌రెడ్డి,దామోదర్‌రెడ్డి,మధుసూదన్‌గుప్తా,మధుసూదన్‌రెడ్డి,నవాబ్‌పేట్ గోపాల్‌రెడ్డి,బక్కరెడ్డి యాదిరెడ్డి,మల్గాని నరేందర్‌గౌడ్,గుండు రవీందర్, మల్లారెడ్డి, మాణిక్యరెడ్డి,చామంతి శివరాజ్,నార్ల విఠల్,వెంకట్‌రెడ్డి,సయ్యద్ ఫరూక్,మోసిన్,షరీఫ్,జబ్బర్,చామంతి జంగయ్య, కుమార్, మల్లేష్,రమేష్,జిలానీ, ప్రభాకర్‌రెడ్డి,సర్దార్ నయిమ్,ఊరడి నర్సింలు, రాజశేఖర్‌రెడ్డి,రమేష్‌గౌడ్,శివ, భుజంగం,దర్శన్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో భూభారతిపై అవగాహన సదస్సు

**కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్29 :** రాష్ట్ర ప్రభుత్వం ధరణికి బదులుగా తీసుకువచ్చిన భూ భారతిపై నేడు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల తహసీల్దార్ కె.రమేష్ కుమార్ తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో సరిత, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొంటున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొనాలని ఆయన కోరారు

## ఘట్‌కేసర్‌లో యువకుడు అదృశ్యం

**ఘట్‌కేసర్,ఏప్రిల్29,ప్రభాతవార్త:**



కంపెనీలో పనిచేస్తున్న ఓయువకుడు అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన ఉడతల వినయ్ (22) చర ్లపల్లి పారిశ్రామిక వాడలోని కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈనెల 28న ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి కంపెనీకి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్ చేయగా ఓటీ చేస్తున్నాను ఈరోజు రావడం లేదని రేపు వస్తానని చెప్పాడు. మంగళవారం ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయడానికి ప్రయత్నించగా ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. వినయ్ కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో తండ్రి ఉడతల యాదగిరి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

# పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తెలంగాణ

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుత్ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా రూ.44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్‌విప్ పట్నంమహేందర్‌రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కుల ు ఏర్పాటుచేసి యువతకు ఉపాధికల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్‌పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడుల ు సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ నున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వంవారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంట ామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సా హికుల ు ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపుతో పాటు సబ్సిడీ ప్రోత్సహకాల ు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహద పడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ.1000 కోట్లతో ప నులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు.కోట్‌పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టుల ు అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్ల ు విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్ల ు అభివృద్ధి చేయ నున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రూ.600 కోట్లనిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. శాసనమండలిచీఫ్‌విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా ను అన్నిరంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమలహబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సర్వేనెంబర్ 174 , 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.ం ాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.రా నున్న రెండేళ్లలో కనీసం రూ.5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అ నుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూ.20కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత,తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి,మార్కెట్‌కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతోపాటుఅధికారులు,స్థానికనాయకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ప్రియదర్శిని రైజ్‌తో లీడ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధనసరి సీతక్క

రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల చెర్కు బాలయ్య ఫంక్షన్ హాలులో మంగళవారం తెలంగాణ మహిళా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని రైజ్‌తో లీడ్ అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. మహిళలకు రాజకీయంగా 33 శాతం రిజర్వేషన్ చట్టం కావడంతో రాజకీయంగా అవకాశాలుంటాయని వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా మహిళలు విద్య, వ్యాపార, రాజకీయంలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు.

స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ, నేడు సోనియా, ప్రియాంక గాంధీలు స్వయంచోదకతో రాజకీయాల్లో రాణిస్తున్న విషయాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతామహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జీ టి. వజ్రేశ్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె. శివ చరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కె. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల అక్రమాలకు ఇక చెక్..



**షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఎంతటి నిరుపేద అయిన ధనికులతో సమానంగా సన్న బియ్యం తినే అవకాశం ప్రస్తుత ప్రభుత్వం కల్పించింది. దీనితో నిరుపేదలలో పూర్తిస్థాయిలోసంతృప్తి కనిపిస్తుంది.

మరోవైపు సన్న బియ్యం పంపిణీ రైతులకు కూడా మేలు చేస్తుంది.ప్రభుత్వం మద్దతుధర మీద కొని ప్రతి బియ్యపు గింజ సద్వినియోగం అవుతుంది.

ఒకసారి సన్నబియ్యంపంపిణీ వెనుక స్పందనను పరిశీలిస్తే.. ప్రస్తుతం చౌకధర దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కారక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ ఒభారీఎత్తున ప్రారంభించింది. షాద్‌నగర్ నియోజకవర్గాన్ని తీసుకుంటే ఇక్కడ కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కొందుర్గు 6 మండలాలో కలిపి మొత్తం 149 రేషన్ షాపులు ఉండగా, 12 లక్షల 60వేల 658కిలోల బియ్యాన్ని తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికోసం సరఫరా చేస్తున్నారు .

ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పలు చోట్ల ఇంటింటికి వెళ్లి భోజనం చేసి బియ్యం నాణ్యతగ ాఉందాలేదాఅన్నది పరిశీలించడం విశేషం.

**రైతులకు చేయూత...**

గతంలో రైతుల నుంచి మద్దతు ధరకు బియ్యం కొనుగోలు చేసే విధానం ప్రభుత్వం చేపట్టింది. అయితే బియ్యం అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు చేయడంతో అందరు రైతులకు బియ్యం అమ్ముకునే అవకాశం వచ్చేది కాదు. చాలామందిబయట వ్యక్తులకు బియ్యం అమ్ముకునే వారు. దీనితో ఒకవైపు బియ్యం కొనుగోలు, మరోవైపు నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ... ఇరువర్గాలకు ఈ సన్న బియ్యం పథకం ప్రయోజనం చేకూర్చ నుంది. రెండు వర్గాలకు మేలు చేసేలా ఈ పథకాన్ని రూపొందించడం సర్వత్ర ప్రశంసలు అందుకుంటుంది.

**నిరుపేదలకు అండగా సన్నబియ్యం పంపిణీ.**

తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభమైనసన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిరపేదలకడుపునింపుతుండటం చాలా సంతోషంగా ఉంది. అదే సమసంలో అక్రమ బియ్యంరవాణా సహితం అరికట్టడం జరిగింది. కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోరే ప్రభుత్వమని,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్నారు.

## రియల్టర్ ఆగడాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

**రంగారెడ్డిఅర్బన్, ఏప్రిల్29 ప్రభాతవార్త** మాడుగులమండలంఆర్కపల్లి గ్రామ శివారులోని పలువు రైతులు తమ భూమిని తమకు తెలియకుండానే వెంచర్ చేసినట్లు బ్రోచర్లు చేయడం పట్ల మాడుగుల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వినతిపత్రంలో ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని 244,245,246 సర్వే నెంబర్లలో తమ భూములు ఉన్నాయని తమరి ఎవరికీ తెలియకుండా తమ భూమిలో వెంచర్ చేసి బ్రోచర్లు రిలీజ్ చేయడం పట్ల తాము ఆందోళన గురవుతున్నామని, శ్రీ అన్న ఇన్ఫ్రా కంపని కంపెనీకి చెందిన పలువురు బ్రోచర్లు రిలీజ్ చేయడం పట్ల తాము లకు గురవుతున్నామని వెంటనే అబ్రోచర్ని నిలిపివేయలని వారు కోరారు తమకు తెలియకుండా వెంచర్ బ్రోచెరు రిలీజ్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మాడుగులపోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు...

మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 282,244 245,246 సర్వే నెంబర్లలో తమకు తెలియకుండా ఎవరో వెంచర్ చేశారని మాడుగుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధ్యులు తెలిపారు.

మండలంలోని ఆర్కపల్లి గ్రామ శివారులోని 24 245 246 సర్వే నెంబర్లు తమ భూమి ఉంది అని తమకు తెలియకుండా ఎవరో వెంచర్ చేశారని వార్త పత్రిక ద్వారా తెలిసిందని రియల్ ఎస్టేట్ వ్యాపారం నుండి తమ భూమిని కాపాడాలని వేడుకుంటున్న కథనం ప్రచారం చేసిన వార్త దినపత్రిక కృతజ్ఞతలు.

ఇది దారుణం మాధవాచారి రైతుఆర్కపల్లి తమకు తెలియకుండానే మా పొలంలో వెంచర్ ఏర్పాటు చేయడం దారుణం తమకు తెలవకుండానే తమ పలమనే వెంచర్ ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. వార్త తమకు సమాచారం తెలిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు బెదిరిస్తున్నారు విక్రమాచారి రైతు ఆర్కపల్లి మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ శివారులోని తమకు పొలం ఉందని మేము అమ్ముతామని తెలుసుకొని కొంతమంది ర రియల్ ఎస్టేట్ వ్యాపారులు మా పొలం తనకే అమ్మాలని బెదిరిస్తున్నారు.

మీరు పత్రికల దగ్గరికి ఎలా వెళ్తారని అంటున్నారు. మాకు పత్రికల వారిని ఎలా మేనేజ్ చేసుకోవాలో తెలుసు అని అంటున్నారు. తమ భూమిని అమ్మాలని లేకపోయినా ఇలాంటి బెదిరింపులు ఏంటి అని ప్రశ్నిస్తున్నాం.

# మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 30 మంది పోటీ

### బిసిలకు ఇవ్వాలని పెరుగుతున్న డిమాండ్

**ఘట్‌కేసర్‌రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పోచారం మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కొరకు పార్టీ అధిష్టానం సేకరించిన జాబితా చాతడంతాఅయ్యింది. అధ్యక్ష పదవి అనగానే కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సహం ఉప్పొంగి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇటీవల నియోజకవర్గంలోని తూంకుంటలో జరిగిన పార్టీ సమావేశంలో పోచారం మున్సిపల్ నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కొరకు దాదాపుగా 30 మందికిపైగా పేర్లను నమోదు చేసి జిల్లా అధిష్టానానికి అందజేశారు. పేర్లు నమోదు చేసుకున్న వారిలో గతంలో పార్టీలో ఉండి బీఆర్ఎస్‌ధాటికి తట్టుకుని పార్టీ జెండాను ఎత్తుకున్న వారు కొందరంటే కొందరు ఉన్నారు. అధికంగా కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఇతర పార్టీల నుండి చేరిన వారే నేడు మున్సిపల్ అధ్యక్ష పదవి కావాలని ముందుండి దరఖాస్తులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి కొరకు దరఖాస్తు పెట్టుకున్న కొందరి ముఖ్యుల్లో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుతం మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న మెట్టు గణేశ్ యాదవ్‌లతో పాటు ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన కర్రె రాజేశ్, ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, రాజీవ్ గృహకల్పకు చెందిన దొంతరబోయిన దేవేందర్ ముదిరాజ్, నారపల్లికి చెందిన దళిత నేత ఏర్ర రాజు, మక్తకు చెందిన బి. అనిల్ కుమార్ గౌడ్, చౌదరిగూడకు చెందిన కాంగ్రెస్ సినీయర్ నాయకుడు బండ్లగూడ నగేశ్ గౌడ్, ఇదే గ్రామానికి చెందిన న్యాయవాది పి. అమరేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పసులాది నర్సింగ్‌రావు, బోజిరెడ్డి, అన్నోజిగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకుడు కొంతం శంకర్ రెడ్డి, పోచారంకు చెందిన బద్దం శ్రీనివాస్ రెడ్డిలున్నారు. వీరే గాక మరికొందరు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష పదవి కావాలని దరఖాస్తు పెట్టుకున్నారు. కాగా వీరిలో కొంతమంది మాత్రమే పార్టీలో ఉండి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీఉనికి కాపాడే విధంగా కార్యక్రమాలు చేపట్టిన నాయకులు పార్టీ అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. మరి కొందరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలో చేరి తమపైరవీలతో పదవులు పొంది తమ పబ్బం గడుపుకోవాలని చూస్తుండటంతో నిజమైన నిఖార్సయిన నాయకులు, కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని పార్టీ కార్యకర్తలు యోచిస్తున్నారు. పోచారం మున్సిపాల్టీలో ఇప్పటికి వార్డుల వారిగా చూసిన గ్రామాల వారిగా చూసిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వమే బలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన యేడాదిన్నర అయినా ఇంకా పార్టీ బలం పుంజుకోలేదు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఏర్పడటంతో ఆపార్టీలోకి చేరడానికి జనాలు, నాయకులు ఇష్టపడటం లేదు. ఎమైనా కొత్తగా పథకాలు ఎమైనా అందాయా అంటే అదిలేదు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటనలకే పరిమితం కాగా అభివృద్ధి అనేది కనిపించడం లేదు. పైగా మున్సిపల్ అధికారులు తమ ఇష్టరాజ్యంగా ప్రభుత్వ భూముల్లో ఇంటి నిర్మాణానికి పర్మిషన్‌లు ఇవ్వడం, ప్రభుత్వ భూములు అక్రమణకు గురౌతున్న అధికారులు పట్టించుకోకపోవడం, పలు వార్డుల్లోతాగునీటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొ ంటున్నా నాయకులు పట్టించుకోకపోవడం, మున్సి పల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు, పార్కు స్థలాలు అక్రమణకు గురై నిర్మాణాలు జరుగుతున్నా ఇటు నాయకుల్లో, అటు అధికారుల్లో చలనం లేకపోవడంతో పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అనాసక్తత ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో పార్టీని ముందుండి నడిపించే నాయకుడు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి, ప్రజల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించే నాయ కత్వం పార్టీకి అవసరం. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ పార్టీని బలోపేతం చేయాల్సిన నాయకుడు, పార్టీలోని అన్ని వర్గాలను ఐక్యత చేస్తూ పార్టీని నడిపించే నాయకత్వం ఉండాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అన్ని విధాలుగా ఆలోచన చేసి సమర్థవంతమైన నాయకత్వం పార్టీకి అందించాల్సిన బాధ్యత పార్టీ జిల్లా అధిష్టానంపై ఉంది.

**పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇసారైనా బీసీలకు దక్కేనా ?**

పోచారంమున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి గతంలో పలుమార్లు ఓసీ వర్గానికి చెందిన వారికే అధ్యక్ష పదవి దక్కింది.పలుమార్లు బీసీ వర్గానికి చెందిన నాయకులు అధ్యక్ష పదవి కొరకు ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ సారైనా తమకు పదవి దక్కుతుందాయని పలువురు నాయకులు ఎదురుచూస్తున్నారు. బీసీల నుండి కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న వారిలో ప్రథమ వరుసలో యంనంపేట్‌కు చెందిన మెట్టు గణేశ్‌యాదవ్ ఉన్నారు. ఆ తదుపరి బి. నగేశ్‌గౌడ్, పసులాది నర్సింగ్‌రావు ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎస్సీల నుండి కర్రె రాజేశ్, ఏర్ర రాజు తదితరులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు.

# ప్రమాదకర స్థాయికి ఎయిర్ క్వాలిటీ

◆ అనారోగ్య సమస్యలున్నవారికి మరింత ప్రమాదకరం ◆ ఇండస్ట్రియల్ ఏరియాల్లో అధ్వాన పరిస్థితులు

**హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

కాలుష్యం తీవ్రస్థాయికి చేరి వాతావరణంలో ప్రాణవాయువు పడిపోతోంది. నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అన్ హెల్తీ కండీషన్‌ను చూపిస్తోంది. సాధారణంగా ఉండే ఎయిర్ కన్‌స్ట్రక్షన్, ఇండస్ట్రియల్ పొల్యూషన్‌కు పొగమంచు తోడవడంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. ఇలాంటి వాతావరణం జనాల అనారోగ్యంతోఉన్న వారికి మరింత ప్రమాదకరమని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు. అస్తమా, ఇతర ఊపిరితిత్తుల సమస్యలు, గుండెజబ్బులు, షుగర్, బీపీలాంటివి ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇలాంటి వాతావరణం కారణంగా అరోగ్యంగా ఉన్నవారికి సైతం కొత్త జబ్బులు వచ్చే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు.

**మూడు రెట్లు ఎక్కువగా పొల్యూషన్..**

మరోవైపు వెహికల్ పొల్యూషన్‌తో ఎయిర్ క్వాలిటీ అధ్వాన్నంగా మారుతోంది. ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఈ సమస్య అధికంగా ఉంటోంది. 50 నుంచి 100 మధ్యలో ఉండాల్సిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సిటీలోని అనేక ఏరియాల్లో 100 నుంచి 150 మధ్య ఉంది. అన్ హెల్తీ ఎయిర్ క్వాలిటీని చూపిస్తోంది. డబ్ల్యూ హెచ్‌వో సూచించిన ఎయిర్ క్వాలిటీ పీఎం 2.5(కాలుష్య కారకాలు) ప్రమాణాల కంటే సిటీలో 3.1 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సైట్‌లో పేర్కొంది. నగరంలోని జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, మల్లాపూర్, గడ్డిపోచారం, కుత్బుల్లాపూర్, చర్లపల్లి, గాజుల రామారం, బాచుపల్లి, పటాన్‌చెరు వంటి పలు ప్రాంతాల్లో ఫార్మసీకి చెందిన బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే కెమికల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంటోంది.



**ఫ్యాక్టరీల నుంచి గ్యాస్, పొగ...**

ఫ్యాక్టరీల నుంచి వెలువడే గ్యాస్, పొగ కలిసి ఏర్పాటే పొగ, దీంతో పాటు వెహికల్స్ నుంచి వచ్చే పొగ కారణంగా చాలా మంది ఊపిరితిత్తుల సంబంధిత సమస్యల బారిన పడుతున్నారని డాక్టర్లు చెపుతున్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం ఈ తరహా కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వీటితోపాటు తీవ్రమైన తలనొప్పి, సైనస్, కంటి సమస్యలు, వీక్ నెస్ వంటి హెల్త్ ఇష్యూస్ వస్తున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. ఉదయం చలి..మధ్యాహ్నం ఎండలు నెకలకొన్న నేపథ్యంలో చలి కారణంగా చర్మ సంబంధిత వ్యాధులైన అలర్జీ, వాంతులు వంటి సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వృద్దులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వెహికల్స్ ఎక్కువతుండటంతో...**

వెహికల్స్ సంఖ్య పెరగడమే పొల్యూషన్‌కు ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు అంటున్నారు. నగరంలో కోటికిపైగా జనాభా ఉండగా, వాహనాల సంఖ్య సుమారు 86లక్షలకు చేరింది. వీటిలో 70 శాతంవరకు టూవీలర్స్ ఉండగా, 10 శాతం కార్లు ఉంటాయని, మిగతావి ఆటోలు ఇతరత్రా వెహికల్స్ అని ట్రాన్స్‌పోర్టు అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి ఏడాది బైక్‌ల రిజిస్ట్రేషన్ 15 శాతం, కార్ల రిజిస్ట్రేషన్లు 10 శాతం పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వెహికల్స్ నుంచి వెలువడే పొగతో గాలిలో కాలుష్య తీవ్రత పెరిగిపోతోంది.

**రెసిడెన్షియల్ ఏరియాల్లో చెత్తను తగులపెట్టొద్దు..**

ఇండస్ట్రియల్ ఏరియాలో వెహిల్స్ పరిశ్రమల నుంచి వెలువడే కెమెకల్ గ్యాస్ వల్ల అక్కడి జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. మరోవైపు జిహెచ్‌ఎంసి, శివారు ప్రాంతంలోని మున్సిపల్ ఏరియాల్లో చెత్తను కాలుస్తున్నారు. దీనివల్ల పొల్యూషన్ ఏర్పడుతోంది. ప్రభుత్వం వీటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని, పాత వెహికల్స్ కారణంగా రెట్టింపు పొల్యూషన్ అవుతోంది. పాత వెహికిల్స్‌ను తీసేయాలని 2003 లో సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అది ఇంప్లిమెంట్ కావడంలేదని పలువురు పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

# స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తిగౌడ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతల రామ్మూర్తిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ లను విడుదలకోరుతూ మంగళవారం బిసి సంక్షేమ సంఘం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త ఆందోళన నేపథ్యంలో ముందస్తుగా వనస్థలిపురం పోలీసులు రామూర్తి గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బకాయిల విడుదల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన ఫీజు స్కాలర్ షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్‌లను పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను చదువుకు దూరం చేస్తూ నానా అవస్థలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఏ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల చదువులు పట్ల చిత్తశుద్ధితో ఆలోచన చేసే ప్రభుత్వాలు రావడం లేదని గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మూడు సంవత్సరాలు ఫీజు రీయంబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటివరకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. హాస్టల్ అద్దె బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్తా మన్నారు.

త్వరలో బకాయిలను విడుదల చేయకుంటే అన్నివిద్యార్థి సంఘాలను కలుపు కొని రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# మండుతున్న ఎండలతో వడదెబ్బ ముప్పు

◆ గాంధీ ఆస్పత్రికి పెరుగుతున్న రోగులు
◆ వైద్య సేవలకు అన్ని ఏర్పాట్లు



గాంధీ హాస్పిటల్..(ఇన్‌సెట్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

రోజురోజుకు మండుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు మరింత ఆందోళ చెందుతున్నారు. నగరంలో పగటి ఉష్ణోగ్రతలు తరచుగా 40 డిగ్రీలు దాటుతోంది. ఉదయం పది దాటిందంటే భానుడు ఠారెత్తిస్తున్నాడు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4 గంటల వరకు వేడి గాలులతో జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో వడదెబ్బలు తాకి ఆస్పత్రులకు చేరుతున్నారు. ఇలాంటి వారి కోసం ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**నీడలోనే ఉన్నామని...**

నీడలోనే ఉన్నామని భావించాల్సిన అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు. వడగాలులు వీచి వడదెబ్బ తాగే ఆవకాశాలు ఎక్కువగా ఉంటాయని, నీడలో ఉన్నా తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఇంట్లో ఉన్నా కొన్నిసార్లు వడదెబ్బ ముప్పు తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక వేడి కారణంగా అనారో గ్యంతో గాంధీ ఆసుపత్రికి వస్తున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతోంది. మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ముప్పు ఉండటంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. రోగుల కోసం గాంధీలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వడదెబ్బ తాకిన రోగులకు ఇవ్వాల్సిన వైద్య అవసరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు జరిపారు. ఓఆర్ఎస్, ఫ్లూయిడ్స్ లాంటి వాటితోపాటు ఇతర ఔషధాలను అందుబాటులో ఉంచినట్లు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్‌కుమారి తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ఇంట్లో ఉన్నాసరే ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండలు తగ్గే వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. తప్పనిసరి అయితే కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లోకి వేడిగాలులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాల్పులు ఇంట్లోకి చేరకుండా కర్టెన్లు వాడాలి. తరచూ నీరు తాగాలి. తరచుగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా లభించి వడదెబ్బ బారిన పడకుండా కాపాడతాయి. ఇవి కూడా అందుబాటులో లేకపోతే ఉప్పు కలిపిన మజ్జిగ, నీళ్లు తరచుగా సేవించాలి. ప్రతిఒక్కరూ కనీసం 4 లీటర్ల నీటిని తాగాలి. ఎండలో పని చేసేవారు మరో లీటర్ నీరు అధికంగా తీసుకోవాలి. చెమటను పీల్చి శరీరాన్ని చల్లబరిచేందుకు ఉపయోగపడే, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. రోడ్డుపక్కన విక్రయించే జ్యూస్‌లు, చెరుకురసం, కూల్‌డ్రింక్‌లులాంటి వాటికి దూరంగా ఉండాలి. ఎక్కడ అందుబాటులో ఉన్నా కొబ్బరి బోండాం లాంటివి తాగాలి.

**డీహైడ్రేషన్ కాకుండా...**

ఎలాంటి మసాలాలు లేకుండా తాజాగా వండిన ఆహారం మాత్రమే తీసుకోవాలి. మద్యం సేవించడం కూడా వేసవికాలంలో ఇబ్బందికరమే. వేడి చేసి చల్లార్చిన నీటిలో ఓఆర్ఎస్ కలుపుకొని తాగడంవల్ల డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవచ్చు. తరచుగా ఉప్పు, నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి. అనారోగ్య కారణంగా మందులు వాడుతున్న వారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. డీహైడ్రేషన్ వల్ల బీపీ తగ్గి ఉంటుంది. ఈ సమయంలో బీపీ మందులు వేసుకుంటే మరింత ప్రమాదకరంగా మారుతుంది. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎండాకాలంలో కాలంలో వాంతులు, విరేచనాలు కావడంతో పాటు అపస్మారక స్థితిలో ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులకు గైరాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. కార్యాలయంలోకివెళ్లి ఎవరెవరు వచ్చారని పరిశీలించి, హాజరు రిజిస్టర్ ప్రకారం ఒక్కొక్కరికి పేరు పేరున పిలిచి సమయానికి రాని సిబ్బందికి హాజరు రిజిస్టర్‌లో ఆబ్సెంట్ వేశారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ అన్ని విభాగాలను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా, కార్యాలయ నిర్వహణ, రికార్డులు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి సికింద్రాబాద్ మండలంలో ఎంతమంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను ఫిజికల్ వెరిఫికేషన్, స్క్రూటీనిచేసి పంపించారని తహసీల్దార్‌ను అడగ్గా 7327 మంది నిరుద్యోగ యువత ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటివరకు 2572 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలపగా అన్ని దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకుని, దరఖాస్తులను ఫిజికల్‌గా వెరిఫైచేసి త్వరగా స్క్రూటిని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీఓ పి.సాయిరాం, తహసీల్దార్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆఫీసులో హాజరు రిజిస్టర్ తనిఖీ చేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# ఉగ్రవాదంపై ప్రధాని చర్యలకు సంపూర్ణ మద్దతు

**-మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ... పహల్గాం ఉగ్రదాడిపై జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిరసన**

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

ఉగ్రవాదాన్ని అరికట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే ఏ చర్యలకైనా పూర్తి మద్దతు ఉంటుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై నిరసనగా మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, కార్పొరేటర్లు, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది నిరసన తెలుపుతూ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి భారతీయులందరీ గుండెలను కలచివేసిందని అన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తున్నాయన్నారు. ఉగ్రదాడి మానవతా విలువలకు, శాంతికి, సమాజ శ్రేయస్సుకు వ్యతిరేక చర్యగా ఆమె పేర్కొన్నారు. ఈదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా ఐక్యతతో స్పందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశ రక్షణకు, ప్రజల భద్రతకు తీసుకునే ఏ నిర్ణయానికైనా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల కార్పొరేటర్లు, వంగ మధుసూదన్‌రెడ్డి, రాధా ధీరజ్‌రెడ్డి, లాల్‌సింగ్, మీర్జా బిగ్, సోహెల్ ఖాద్రీ, జగదీశ్వర్ రావు, రాజశేఖర్ రెడ్డి, బిజేపీ, ఏఐఎంఐఎం, కాంగ్రెస్ కార్పొరేటర్లు, సిసిపి శ్రీనివాస్, సిఈ భాస్కర్‌రెడ్డి, రత్నాకర్, అడిషనల్ కమిషనర్లు గీతారాధిక, వేణు గోపాల్, సరోజ, పంకజ, జోనల్ కమిషనర్లు రవికిరణ్, హేమంత్ కేశవ్‌పాటిల్, అపూర్వచౌహాన్, వెంకన్న, సిఏ అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది, జిహెచ్‌ఎంసికి చెందిన ఆయన యూనియన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గద్వాల్ విజయలక్ష్మీ



కొత్త కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను అభినందిస్తున్న ఇలంబర్తి

## జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా కర్ణన్ బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్‌ఎంసి) కొత్త కమిషనర్‌గా ఆర్.వి.కర్ణన్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఆర్.వి.కర్ణన్ జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా నియమితులయ్యారు. బదిలీపై వెళుతున్న కమిషనర్ కె. ఇలంబర్తి నుండి ఆర్ వి కర్ణన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలం దించిన ఆర్.వి.కర్ణన్, హైజీన్ ప్రమాణాలను ఉల్లం ఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్‌క్రీమ్ పార్లర్లు వంటి ఆహార సంస్థ లపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి, ప్రజలలో ఆహార భద్రత పై అవగాహన పెంచారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ గా కొనసాగిన కె. ఇలంబర్తి, జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగు దల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన హైదరా బాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) పరిధిలో ఎంఏయుడి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా, నూతన కమిషనర్‌కు అలాగే బదిలీపై వెళుతున్న ఇలంబర్తికి జిహెచ్‌ఎంసి అధికా రులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సందేశాత్మక నాటకం దిబ్బదేశానికి అవతల

**తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు రమణాచారి**

**రవీంద్రభారతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

సమాజంలో కార్మికులు, కూలీలు, దొంగలు, సృజనాత్మక కళాకారులు, దురాశపరుల వల్ల ఏదో ఒక విధంగా అణచివేయబడిన వారు సంస్కరణకోసం చేసిన ఉద్యమ వినూత్న సందేశాత్మక కథాంశమే దిబ్బ దేశానికి అవతల నాటకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహా దారు, విశ్రాంత ఐఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ప్రతీనెలా నాట కం... ప్రేక్షకుడికి వినోదం; నటుడికి ఆనందదం... అదే మా బాట - మాట నినాదంతో నెలనెలా ఒక నాటక ప్రదర్శన కావిస్తూ రంగస్థల రంగం, కళాకారులు, సాంకేతికవర్గానికి ఇస్తున్న ప్రోత్సాహంలో భాగంగా ఈరోజు రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో థియేటర్ బ్రిడ్జి, హైదరాబాద్ వారి సమర్పణలో బాదల్‌సర్కార్ హాట్‌మాలా కే ఉస్‌పార్ మూలరచనకు శివాల గోవిందరావు, వి.వికాస్ చైతన్యల తెలుగు అనువాదం, వికాస్ చైతన్య దర్శకత్వంలో రూపొందిన దిబ్బ దేశానికి అవతల సందేశాత్మక నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడింది. ప్రధాన పాత్రల్లో అనిల్, భార్గవ్, హేమంత్, ఇంద్ర, కిరణ్, పవన్, ప్రశాంత్, శేఖర్, శ్యామ్, శ్రీరామ్, సూర్యచంద్ర, సుశాంత్, సంజయ్ తదితరులు నటించి తమతమ పాత్రలకు జీవంపోసి అశేష ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రస రంజని కార్యవర్గం సభ్యులు రామకోటేశ్వరరావు, నటరాజ్, మోహన సేనాపతి తదితరులు పర్యవేక్షించారు.

## రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తన పాలన కొనసాగిస్తుందని తెలంగాణ బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. తెలంగాణకు ప్రత్యేక సాంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయని, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పోరాటం జరిగిందని, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళల పోరాటం వల్లే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలైనా ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. రేవంత్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించిందని ఇంకా చేయాల్సి చాలా వుందన్నారు. 25 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, 24 గంటలు ఉచిత విద్యుత్తు, ఏటా ఎకరాకు 12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12000 సహాయం తదితర అంశాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని, తొలి ప్రధాని నెహ్రూ నీటిపారుదల, విద్య, అంశాలపై దృష్టి పెట్టారని ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, ఆ తర్వాత పి.వి నరసింహా రావు మన్మోహన్‌సింగ్ ఆధునిక అభివృద్ధి, టెలికామ్, సాఫ్ట్‌వేర్ వంటి సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారని వారి కృషివల్లే భారత్ ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 60 వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిందని ఏడాదిలోనే రాష్ట్రానికి 25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చేసిన కృషి ఫలించిందని అన్నారు. ఇటీవల రాజీవ్ యువ వికాసం పేరుతో ఒక పథకం ఆవిష్కృతమైందని, నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం మనోజ్ మహతో (40) హైదరాబాద్‌కు వచ్చి, దేవారంజల్ విలేజ్‌లో నివాసం ఉంటున్నారు. అతనికి 5గురు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులకు గురై మనస్థాపానికి గురై తాను ఉంటున్న ఇంట్లోనే సోమవారం రాత్రి దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నేడు రవీంద్రభారతిలో "బసవేశ్వర జయంత్యోత్సవం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** సామాజిక సంస్కర్త, తత్వవేత్త మహాత్మ బసవేశ్వర 892వ జయంతోత్సవాన్ని నేడు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో వారు సంఘం ప్రతినిధులతో కలిసి జయంతి కార్యక్రమ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ బసవేశ్వర జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో సహా పలువురు ఎంఎల్ఎలు ఎంఎల్‌సిలు హాజరవుతారని తెలిపారు. తన రచనలు కవిత్వం ద్వారా శరణ సమాజాన్ని తయారు చేయడంలో బసవేశ్వరుడు గణనీయమైన కృషిచేశారని కొనియాడారు. ప్రతి జిల్లాల్లో బసవన్న భవనాలు నిర్మించాలని సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.దినేశ్‌పాటిల్, కోశాధికారి కల్లపల్లి రాచప్ప, జిహెచ్‌ఎంసి ప్రెసిడెంట్ శివశరణ్, యూత్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, మహిళా విభాగం అధ్యక్షురాలు సూర్య శ్రావణి, ప్రధాన కార్యదర్శి ఎన్.విద్యులత పాల్గొన్నారు.

**హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**ముషీరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

ఒక వ్యక్తిని హత్య చేసి, లిఫ్ట్‌లో పడేసిన హంతకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో సెంట్రల్‌జోన్ డీసీపీ కె.శిల్పవల్లి హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లోని జేఈఈ ప్లాజా బిల్డింగ్ వద్ద ఫుట్‌పాత్‌పై నివసించే అజయ్(34) సూర్యాపేటకు చెందిన చెపూరి నరేందర్(40) ఇరువురూ ఈనెల 27వ తేదీ రాత్రి పదకొండున్నర గంటల సమయంలో గొడవపడుతూ ఉండగా గమనించిన జేపీసీ ప్లాజా సూపర్‌వైజర్ ఈడం మురళీధర్ వారి వద్దకు వెళ్లి గొడవ చేయవద్దని మందలించి పంపించి వేశారు. 28వ తేదీ ఉదయం బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ సంపత్ వచ్చి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి రక్తపు మడుగులో పడిఉన్నాడని మురళీధర్‌కు చెప్పాడు. మురళీధర్ వెళ్లి చూడగా అక్కడ పడిఉన్న వ్యక్తి రాత్రి గొడవపడుతున్న వ్యక్తి అజయ్‌గా గుర్తించి, 100కు డయల్ చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. మురళీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మంగళవారం ఉదయం ఎంజీబీఎస్ బస్టాండు వద్ద చేపూరి నరేందర్‌ను గుర్తించి, పట్టుకున్నారు. నరేందర్ గత సంవత్సరం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇదే విధంగా హత్య చేసి, చెంచల్‌గూడ జైలు నుండి గత మార్చిలోనే బెయిల్‌పై బయటకు రావటం, నరేందర్ పై గతంలో కూడా పలు కేసులు నమోదయి ఉండటం, ముందురోజు రాత్రి అజయ్‌తో గొడవ పడటం, వీటన్నింటి ఆధారంతో నరేందర్‌ను అనుమానించిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా అజయ్‌ను హత్య చేసింది నరేందరే అనే విషయం తేలింది. నరేందర్ ఒక్కడే హత్య చేశాడా, లేక ఎవరైనా సహాయం చేశారా, ఎందుకు హత్య చేశాడు, తదితర అంశాలపై విచారణ కొనసాగుతుందని, పూర్తి వివరాలు త్వరలో తెలుస్తాయని డీసీపీ పేర్కొన్నారు. నరేందర్ నుండి అజయ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అతడిని రిమాండ్‌కు తరలించారు.



వివరాలు వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి

## తప్పిపోయిన చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఇంటి నుండి తప్పిపోయిన చిన్నారిని కెపిహెచ్బి కాలనీ పోలీసులు కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. కెపిహెచ్బి కాలనీ రోడ్డు నెంబరు 2లో చిన్నారి మంజు (5) మంగళవారం ఉదయం తప్పిపోయింది. దీంతో స్థానికులు తప్పిపోయిన చిన్నారిని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. కెపిహెచ్బి కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు విచారించి అమ్మమ్మకు మంజును అప్పగించారు. చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐ రవికుమార్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని కుటుంబ సభ్యుల అప్పగిస్తున్న పోలీసులు

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



రావిర్యాల గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న బీజెపి నాయకులు

**జిల్లెడుచౌదరిగూడ, ఏప్రిల్29, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామ ప్రజలకు వివరించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంచార్జి అందె బాబయ్య ,రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావులు అన్నారు. మంగళవారం జిల్లెడుచౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో గావ్ చలోబస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ లో కేంద్రం వాటా రాష్ట్ర వాటా గురించి ప్రజలకు తెలిపారు. అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అతి పురాతనమైన సోమలింగేశ్వర దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లో జిల్లా సీనియర్ నాయకులు పసుల ప్రశాంత్, రాజు ,బోయ కుర్మయ్య, కొండ శ్రావణ్ కుమాం, అనిల్, రాజు. శివ కుమార్, సత్యం, ఇస్తారయ్య, చిల్ల రమేష్. కోట్ల ప్రశాంత్ రెడి, బండ సంతోష్. గోధుమ రాశి మల్లేష్ ,దశరథం తిరుపతయ్య పవన్ కుమార్. శ్రీను పాల్గొన్నారు.

## మైత్రి యువజన సంఘం అధ్యక్షులుగా మనోహర్ గౌడ్

**కేశంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త..** మనం బాగుండాలి మనతోపాటు పదిమంది బాగుండాలి అంటూ చిన్నతనం నుండే సేవా గుణాన్ని అవలంబించుకుని తను పుట్టిన గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ నాయకుడు వన్నాడ మనోహర్ గౌడ్. ఇందులో భాగంగా మంగళవారం వేముల నర్వ గ్రామంలో మదర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జేమ్స్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించిన మైత్రి యువజన సంఘం సభ్యులు. ఈ కార్యక్రమాన్ని జిమ్స్ హాస్పిటల్ వైద్యులు రఘునందన్ బృందం ఆధ్వర్యంలో 128 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య స్థితులను బట్టి వారికి మందులు ఇవ్వడం జరిగింది, 12 మందికి మెరుగైన వైద్యానికి చిన్న జీయర్ స్వామి హాస్పిటల్ ముచ్చింతల్ ఆసుపత్రికి తీసుకెళ్లామని వారికి ఆసుపత్రిలో సరిపడా వైద్యం అందించి తగిన మందులు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన వన్నాడ మనోహర్ గౌడ్ ను గ్రామస్తులు యువకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రఘురాం, జనరల్ ఫిజీషియన్ పిజిస్తాన్, మృదుల, సల్మాన్, నాయుడు, గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న లక్ష్మి, మైత్రి యువజన సంఘం సభ్యులుమనోహర్‌గౌడ్, మల్లేష్, ఆనంద్, రాఘవేందర్, నవీన్, శ్రీకాంత్, ఆంజనేయులు, కృష్ణ, వైద్యసిబ్బందిబృందం పాల్గొన్నారు.

## హరితసేనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**కీసర, ఏప్రిల్29, ప్రభాతవార్త:** హరితసేనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కీసర గ్రామ మాజీ సర్పంచ్ నామకపు మాధురి వెంకటేష్ అన్నారు. మంగళవారం హరితసేనలో భాగంగా కీసరలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ హరితసేనలో మొక్కలను నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రకృతి విలయాల నుండి తప్పించుకోవాలంటే తప్పకుండా ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మనకు మంచి ఆక్సిజన్, కాలుష్య రహిత వాతావరణం ఉండాలంటే ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని రక్షించే బాధ్యత కూడా చేపట్టాలని కోరారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని మొదలు పెట్టి అందరిని భాగస్వామ్యంచేస్తున్న మాజీ రాస్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంటోళ్ల మహేశ్వరి, భావిత, స్నేహ, వనజ ు పాల్గొన్నారు.

## పత్తా లేని వైద్యులు..పరేషాన్ లో ప్రజలు

**. కేశంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త..** వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే మండల ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం ఏంటని అన్నారు బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం ఆయన ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఎవరు కూడా ఆసుపత్రి సిబ్బంది లేరని ఎక్కడ చూసినా ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిస్తున్నాయని, ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో ఎవరికి తెలియదని అన్నారు, సమయపాలన పాటించని ఆసుపత్రి సిబ్బంది సరైన పద్ధతిలో పని చేయాలంటే ఇందుకు బయోమెట్రిక్ విధానాన్ని చేయడమే సరైన మార్గమని జిల్లా వైద్యాధికారి స్పందించి వెంటనే కేశంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేందుకు సాధ్యపడుతుందని అందుకు బయోమెట్రిక్ విధానమే సరైన మార్గమని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్29 :** ఫరూఖ్‌నగర్ వివేకానంద కాలనీ సమీపంలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుమలగారి సత్యనారాయణ తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి ముక్కు పుడక, బొట్టు, కండ్లు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు ప్రదీప్, రాఘవరెడ్డి, ముత్యాలు, యూత్‌సభ్యులు, భక్తులు ఆర్.కైలాస్‌నాథ్, ఆర్.ప్రసాద్, కుమార్, శ్రీశైలం, విజయ్, భూషంనరేష్, తేజ, కాలనీవాసులు, నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు మలగారి సుదర్శన్. సంతోష్, రవి, సురేష్, సాయికృష్ణ, నరేందర్, నరేష్, జీవన్, చింటు, సాయి, శ్రీకాంత్, హరీష్, మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**శంకర్‌పల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త:** తమ భూములను తిరిగి ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 109వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ బడా కార్పొరేట్ సంస్థకు చెందిన వారు గిరిజనుల భూములను ఆక్రమించుకొని గిరిజనుల పైనే అక్రమంగా కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. కొందరు నేతలు వచ్చి సంఘీభావం ప్రకటిస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై 109 రోజులకుపైగారిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# భూ భారతితోనే భూ సమస్యలు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





**కడ్తాల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి 2025 చట్టంతో భూసమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారాపరిష్కారం దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం కడ్తాల్ మండలంలోని ఎంబీఏ ఫంక్షన్ హాల్లో జరిగిన అవగాహనసదస్సులో ఈ చట్టం గురించి రైతులకు అవగాహనకల్పించారు. సదస్సులో కలెక్టర్ వివరించడంతో, భూములపై రైతులకు సంపూర్ణ యాజమాన్య హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను ప్రవేశ పెట్టినట్లు స్పష్టం చేశారు. నూతన చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉన్నాయి. భవిష్యత్తులోఆధారతరహాలో భూముల పైసర్వేలు నిర్వహించి, ఖచ్చితమైన హద్దుల వివరాలను సమగ్రమైన రూపంలో భూధార్లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవడంజరుగు తుందని చెప్పారు. ఈ చట్టం ద్వారాసాదాబైనామాసమస్యలు వేగంగా పరిష్కారం పొందడంతోపాటు, వారసత్వ హక్కు లసంక్రమణకు ప్రత్యేకమైనమార్గాలను అందించడం జరుగు తుందని చెప్పారు. రైతుల కోసం వ్యవస్థ మరింత ఈ నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు.

ఈ చట్టంపై గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకురెవెన్యూసదస్సులునిర్వహించడంతో పాటు, రైతులకుఅవసరమైన న్యాయసహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సదస్సులోకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలనుకాపాడడమే ప్రభుత్వ ధ్యేయ మని అన్నారు. రుణ మాఫీవంటి సంక్షేమ చర్యలతోపాటు భూ భారతి చట్టంరైతులకు మరింత బలాన్ని, హక్కులను అందిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ గుదురుభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఎంపీడీవో సుజాతస్థానికఅధికారులు ప్రజాప్రతి నిధులు రైతులు పాల్గొన్నారు.

**చౌడాపూర్‌లో...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు శాశ్వత పరిష్కారం అవుతాయని, రైతులు చట్టంపై అవగాహన కలిగి వుండాలని వికారాబాద్ జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యనాయక్ తెలిపారు .మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రం, తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతిలో పొందుపర్చిన అంశాలపై మండల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ ఏం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టాన్ని ప్రాల్ చేసుకోవచ్చని , అక్కడ న్యాయం జరుగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని అన్నారు.. తహసిల్దార్ ప్రబులు, ఎంపీడీవో సోమలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు రాము, యాదయ్య, గోపాల్, మణికంత, శరత్, రమేష్, అధికారులు, నాయకులురైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు, నాయకులు

**71.6 శాతం ఉత్తీర్ణత సాధించిన కళాశాల**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 29 :** ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువులంటే చులకనగా చూసే ఈ సమాజంలో ఇప్పుడు కథ మారిపోయింది. ప్రభుత్వ కళాశాలలో కూడా ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచి 90 శాతానికి పైగా మార్కులు సాధించి మేము సైతం అంటున్నారు షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 71.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 22 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించడం విశేషం. ఇక 98.6 శాతం మార్కులు సాధించిన మానస, 96 శాతం మార్కులు సాధించిన ఆయేషా బేగం, అదేవిధంగా ముడావత్ నిఖిత, స్వరూప, దివ్య, వైష్ణవి, శృతి, మాడగారి శైలజ, కేశ శివాని, భార్గవి, ఆశ, అరవింద్, శివరామకృష్ణ, విస్లావత్ జితేందర్, ఆనంద్, రామ్‌చరణ్, రాణి ప్రవీణ్, స్వాతి, కావేరి, ప్రియాం, బిశ్వాల్, పి.స్వామి, అర్జున్‌లు 90 శాతం మార్కులు సాధించినట్లు సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఖాజాపాషా (కేపీ), వి రాజేష్, ఎమ్మెల్యే శంకర్ వ్యక్తిగత కార్యదర్శి లింగారెడ్డిగూడ అశోక్, కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం మరువలేనిదని, విద్యాభివృద్ధికి ఆయన కంకణం కట్టుకొని పనిచేస్తున్నారని, దీంతో తమ విద్యార్థుల ఉత్తీర్ణతపై కూడా ప్రభావం చూపిందని ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 71 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం మధ్యాహ్న భోజనం, ఫర్నిచర్ సహకారం, క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే అందించడం వల్ల విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడి వారిలోని ప్రతిభ కూడా బయటపడిందని పేర్కొన్నారు.

## మంచి నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారం

### సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్



**శంకర్‌పల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త:** నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారమని కాబట్టి వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్) పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చడానికి కీ.శే.ఎం.నర్సింహస్వామి (బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్), అలాగే కీ.శే.వడ్ల మోనాచారి (సామాజిక కర్త) పేరిట చలివేంద్రాన్ని ప్రారంభించిడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను చేయాలన్నారు. వికారాబాద్ రైల్వే శాఖ ఆఫీసర్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ అన్న పేరిట, వేణేంద్రచారి నాన్న పేరిట ప్రయాణీకుల దాహన్ని తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ రవిందర్ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ వాళ్ళు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, టీచర్ ఆర్.కళావతి, ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్, కార్తిక్ యాదవ్, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వినయ్ కుమార్ గౌడ్, ధీరజ్, శ్రీశైలం, రైల్వే సిబ్బంధి, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**కొడంగల్ రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము అందించారు. మంగళవారం కొడంగల్‌లో ప్రభాకర్‌గౌడ్ కుమారుడు నవీన్‌కుమార్‌గౌడ్‌కు రూ.50వేల చెక్కును అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ దోహదపడుతుందని ఆయన తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**శామీర్‌పేట్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందిన రోగులకు ఆర్థిక సాయం అందుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన తూంకుంట మున్సిపాలిటీకు చెందిన బానాల రాజేశ్వరీకి సంబంధించి సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. రాజేశ్వరీ అనారోగ్యంతో ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు సీఎం ఆర్‌ఎఫ్ నుంచి రూ.33,000లు మంజూరు కాగా రాజేశ్వరీకి చెందిన చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## సబ్సిడీపై స్ప్రింక్లర్ సెట్ లు పంపిణీ

**దుద్యాల్, ఏప్రిల్29, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని రైతులకు సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్ సెట్ల ు ఎంపీడీవో మహేష్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ సురేంద్రనాథ్ లు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో మండలానికి జైన్ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ కి సంబంధించిన స్ప్రింక్లర్ 39 యూనిట్ లు మంజూరైనట్లు తెలిపారు. మంగళవారం దుద్యాల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 39 యూనిట్ ల ు రైతులకు పంపిణీ చేశారు. ఏఎంసి వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ తదితరులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో కొడంగల్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, ఏఈవోలు మాణికేశ్వరి, రేణుక, పిఎసిఎస్ డైరెక్టర్లు వెంకటయ్య, ఖలీల్ పాషా, నాయకులు ఖాజ, శ్రీశైలం, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## రాసి సీడ్స్ పత్తి పంటపై సమృద్ధి సదస్సు

**మాడ్గుల, ఏప్రిల్29, ప్రభాతవార్త:-** రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల మండల రైతు వేదికలో రాశిసీడ్స్ వారు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు యాజమాన్య పద్ధతుల గూర్చి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ ప్రతినిధి రీజినల్ మేనేజర్ ప్రసాద్ మధు మాట్లాడుతూ పత్తి పంటలను ఆశించే చీడపీడల గూర్చి అవగాహన కల్పించారు. అలాగే నూతన వంగడాలైన రాశి స్విఫ్ట్ గత సంవత్సరం యాంత్రికరణ పద్ధతి ద్వారా సాగు చేసి అధిక దిగుబడులు పొందిన రైతులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం కూడా రాశి సీడ్స్ పత్తి విత్తనాలు సాగు చేసి మంచి దిగుబడులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఐ రంగారెడ్డి హయత్ నగర్ కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది మరియు రాశి ప్రతినిధులు ఆనంద్ , కళ్యాణ్ , ప్రకాష్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కూచిపూడిలో మోక్షధృతి ప్రతిభాపాటవాలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** కూచిపూడి నృత్యంలో మోక్షాధృతి అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొందారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన కూచిపూడి కళాకారిణి మోక్షాధృతి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రపంచ నృత్య దినోత్సవంలో పాల్గొన్నారుగా స్ఫూర్తి జాతీయ నృత్య ఉత్సవం-2025కార్యక్రమంలో మోక్షాధృతి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకున్నది. ఈసందర్భంగా ఆమె తల్లిదండ్రులు దోసపాటి శంకర్, ప్రవర్షిలను నిర్వహకులు అభినందించి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అకుంఠిత దీక్ష, పట్టుదలతో అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు సాధించాలని ఆయన అభినందించారు. నిర్వహకులు, నృత్యాచార్యులు, నాట్యగురువులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ సక్సెస్‌తో కాంగ్రెస్‌లో వణుకు

### గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్





సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

**తాండూరు, మార్చి 29, ప్రభాతవార్త :** రజతోత్సవ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీలో వణుకు ప్రారంభమైందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ అన్నారు. మంగళవారం తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ బిఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సరెడ్డి, కోహీర్ శ్రీనివాస్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీంతో కలిసి మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ సభపై కాంగ్రెస్ పార్టీ మంత్రులు చేసిన వాఖ్యలను ఖండించారు. 11నెలల కాంగ్రెస్ పాలనపై వ్యతిరేఖతతో ఉన్న రైతులు, ప్రజలు నాయకులు మాజీ సిఎం కేసిఆర్‌ను చూసేందుకు లక్షలాదిగా తరలివచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ నిర్వహిస్తే అందులో సగం మంది కూడా రారని, దమ్ముంటే సభ పెట్టి నిరూపించుకోవాలని తెలిపారు. రజతోత్సవ సభలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రశ్నిస్తే కాంగ్రెస్ వాళ్లకు మింగుడు పడడంలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీపై పగతో సభ పెట్టలేదని.. అమలు చేయని హామీలను మాత్రమే ప్రశ్నించారని అన్నారు. రజతోత్సవ సభను అబాసుపాలు చేసేందుకు నాయకులు, అభిమానులను వెళ్లనీయకుండా పోలీసులు, ఆర్టీఏ, ఇతర శాఖల అధికారులతో ఎన్నో అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. రజతోత్సవ సభ విజయవంతం కావడంతో మింగుడు పడలేక కడుపు మంటతో అనవసర వాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. హామీల అమలులో విఫలమైన చేతకాని ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని గుర్తించుకోవాలని హెచ్చరించారు. త్వరలోనే అన్ని జిల్లాలతో పాటు తాండూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో లక్షమందితో సభలను నిర్వహించి చూపిస్తామని సవాల్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బార్ లైసెన్స్‌కు లాటరీ నిర్వహణ





ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కొడంగల్, ఏప్రిల్ 29(ప్రభాతవార్త):** కొడంగల్‌లో బార్ లైసెన్స్ టెండర్‌కు 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. అందులో సురేష్‌నాయక్‌కు లాటరీ ద్వారా టెండర్ దక్కింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సభ సక్సెస్ అయినందుకే ఒళ్లు మంట

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించి రంగల్ సభా సక్సెస్ అయినందుకే కాంగ్రెస్ నాయకులను ఒళ్లు మంటలెక్కుతున్నాయని జిల్లెడు చౌదరిగూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ సభను ఉద్దేశించి అధికార పార్టీ నాయకులు సభకు వచ్చిన జనాలను చూసి ఓర్వలేక మంత్రుల నుంచి గ్రామ శాఖ నాయకుల వరకు భయం పుట్టుకొని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గతంలోకి వెళ్తే మన తెలంగాణ రాష్ట్రంనిజాంస్టేట్ సపరేట్‌గా ఉండే (హైదరాబాద్‌సంస్థానం)మన షాద్‌నగర్ వాసిబూర్గులరామకృష్ణరావు ముఖ్యమంత్రిగా ఉన్నారని మర్చిపోయారా హైదరాబాద్ స్టేట్ కు సపరేట్ కరెన్సీ ఉండేది దేశంలోనే అత్యంత సంపన్న రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్‌ను ఓర్వలేక ఆంధ్ర నాయకులకు తలొగ్గి మీరు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మండల మాజీ మార్కెట్ డైరెక్టర్ రాములు, మాజి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బాబురావు, పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బర్, మాజీ ఎంపిటిసి సత్య ప్రమోద్ ,మానెయ్య, యువత అధ్యక్షులుధీమగణేష్, బాను నరసింహులు, ఇస్మాయిల్. రాజు, సురేష్, మల్లేష్, శివరాజు, మల్లేష్, రామ్ చరణ్, సద్దాం, సత్యం, పాల్గొన్నారు.

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

### -బిజెపి రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య

**దౌల్తాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త:** జమ్ముకాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అనీ బిజెపి రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య అన్నారు. ఈ సంధర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రశాంతంగా ఉన్న దేశంలో అలజడులను సృష్టించేందుకు ఉగ్రవాదులు దాడులు చేశారని, ఇది అత్యంత బాధకరమని తెలిపారు. అభం శుభం తెలియని అమాయక ప్రజలు ఉగ్రదాదులకు బలి అయ్యారని ఆవేదనను వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ దుర్ఘటనకు పాల్పడినపాకిస్తాన్‌మూల్యంచెల్లించుకోక తప్పదని మండిపడ్డారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరపడం క్షమించరాని నేరమన్నారు.

## ఐపిఎల్ 5 క్రికెట్ విజేత చెన్నై సూపర్ కింగ్స్ విజేతలు



**నందిగామఏప్రిల్ 29 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో జరిగిన ఎపీఎల్ 5 క్రికెట్ టోర్న మెంట్‌విజేతగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. సీఎస్ కే జట్టు కెప్టెన్ పబ్బతి కరుణాకర్ కప్ ను సొంతం చేసుకున్నారు. రన్నర్ గా నిలిచిన ఆర్‌సిబి జట్టు కెప్టెన్ ఎడ్ల కాడి రవి రన్నర్ కప్ తో సరిపెట్టుకున్నారు. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు చెన్నగల నరసింహ లు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్లో హ్యాట్రిక్ వికెట్లు తీసిన క్రీడాకారుడు శ్రీధర్ కు రూ.500 నగదు బహుమతిని చెన్నగళ్ళ సందీప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభయ్య, సతీష్, అశోక్ ,నర్సింహ, దార శ్రీను, స్వామి, ఆఫీస్, కృష్ణ, డేవిడ్, రవి జంగయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలి రావాలి

**నవాబుపేట ఎప్రిల్ 29, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాను మే 7 న ఆవిష్కరణకు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం మండల కేంద్రంలో తహశీల్దార్ జయరాం, ఎంపిడివో అనురాధ చేతుల మీదుగా ఆమార్క్య, సభాపతి గద్దం సాద్‌కుమార్, ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న తదితరులు హాజరు కానున్నారని మండలం నుండి అధిక సంఖ్యలో అంబేద్కర్ వాదులు ఈనేపథ్యంలోమండలంలోనిఆయా గ్రామల్లోవిరుగాప్రచారంచేస్తున్నామని తెలిపారు. ఉత్సవకమిటీ సభ్యులు పవన్‌కుమార్, నర్సింహులు, నర్సింగ్, నాయకులు చంద్రశేఖర్, రత్నం, బక్కని నర్సింహులు, జాన్, పరమానందం, గాలయ్య, రవికుమార్, చిట్టి, పాల్గొన్నారు.

## 21 వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

**షాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త:** దైవచింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని పోలారం తాండలో మంగళవారం గ్రామంలో మాజీ ఎంపిటిసి సభ్యులు వర్య మానెమ్మ లక్ష్మణ్ దంపతులు శ్రీకృష్ణ 21వవార్షికోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు21 సంవత్సరాలుగా శ్రీకృష్ణుని పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మానెమ్మ లక్ష్మణ్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, తిమ్మారెడ్డిగూడ మాజీ సర్పంచ్ బేగారి ఆంజనేయులు, నాయకులు సుభాష్ రెడ్డి, చేవెళ్ల స్వామి, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, దయాకర్, సూర్య, రఫిక్, బాల్య నాయక్, కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 29 :** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేస్తూ, ప్రభుత్వరంగం సంస్థలను ప్రైవేటు పరం చేయడం లాంటి కార్మిక వ్యతిరేఖ విధానాలను అమలు చేస్తూ, కార్మిక రంగాన్నే నిర్వీర్యం చేస్తూ, కార్మికులను బానిసలుగా చేసే యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధంగా చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా తిప్పి కొట్టాలని, ఈ మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్యంగా . కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని, ఈ లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు బానిసలుగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని, ఈ లేబర్ కోడ్ రద్దు చేయడం కోసం ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**శామీర్‌పేట్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త :** అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూడుచింతలపల్లి మండల పరిధిలోని లక్ష్మాపూర్ తండాకు చెందిన ధరావత్ దేవ (35) ప్లంబర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 27న ఉదయం 7 గంటలకు ఇంటి నుండి వెళ్లిన దేవ అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో అంగన్‌వాడి కేంద్రం ఎదుట తలకు రక్త గాయాలతో రోడ్డు పక్కన పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు అతనిని 108 అంబులెన్స్‌లో ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను సోమవారం రాత్రి మృతి చెందాడు. కాగాఏదైన వాహనం ఢీ కొని ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తుండగా గ్రామంలో తల పగిలిపోయి తీవ్ర గాయాలు కావడంతో పలు అనుమానాలు వెళువడుతున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.